ఆంధ్రభూమి

ఆదివారం 1-12-1963

పెళ్ళికొడుకు రాలేదు

సీరియల్ నవల:

రంగపతి

(గతవారం తరువాయి)

పేఅట్టపాటలు లేకుండా పోతరాజుదొడ్డి యిన్నిరోజులు ఎప్పుడూ ఉండలేదు ఈదొడ్లో నెలకు రెండునెలలకూ ఏవో హరికథా కాలక్షేపాలో, గానకచేరీలో జరుగుతూనే ఉంటాయి, మరీనాలుగు వెన్నెలమండీ ఇలాంటి సందర్భం ఒక్కటి కూడిరాలేదు. గానకచేరీలు, వీధిభాగవతులపాటలాలు, బుర్రకథలూ, ఈ రోజుల్లోనూఅరోజుల్లో మాకూడావినోద సాధనాలే. కాని అప్పుడు వీటికన్న స్థానమేవేరు. అప్పుడిని నిజమైన ఆనంద మార్గాలు, నిశ్చితమైన విద్యాసాధనాలు ఇప్పుడువీటితరహాయేవేరు. ప్రజలు, ప్రభుత్వాలు వీటితో వెట్టిరీతిపనులు చేస్తున్నై. విజ్ఞానాన్ని వార్తాపత్రికలు పంచుకొనగా వినోదాన్ని సినిమాలు పంచుకొనగా తక్కినప్రాచీన వైదిక్యాలు సంప్రదాయ నిర్వహణ పేరుతోనో, సంస్కృతి పరిరక్షణ పేరుతోనో ప్రజలముందు వింతవస్తువులుగా ప్రదర్శింపబడి అవిలేకపోతే మానవ వికాసంలో కొరతఉండిపోతుందన్న జాలితో బలవంతంగా ప్రేక్షకుల బుర్రలకు మందులా ఇవ్వబడుతున్నై. కళలు జాలితో నివసించలేవు. కళాకారుడు జాలితో దైన్యప్రదర్శనతో సామాజికుల్ని మెప్పించలేడు ధైర్యంతో, సాహసంతో, ప్రతిభతో మెప్పించాలి. ప్రతుత్వాలు కళల్ని దైన్యదయాపాత్రలు చేసేశాయి. పురావస్తుగృహాల్లోని మట్టిపాత్రలులా జ్ఞాలో ఉంచివిడ అంతుపుల్లా ఆరోగ్యవార్తోత్సవాల్లోని ఆహారోగ్యపు బొమ్మల్లా వీటిని ప్రజలు జాలిగా చూస్తూవస్తున్నారు. ఇది కళకు పాలిప్రదం.

మేదినిపురానికి అప్పుడు సినిమాలు చేరువలో లేవు. రేడియోలు పెద్దపెద్ద పట్టణాల్లోనే మ్రోగుతున్నై. ఈ ఊళ్ళో ఇంకా తోలుబొమ్మలు ఆడుతూనే ఉన్నై. వీధి భాగవతులజట్టులు తిరుగుతూ నేడున్నై బుర్రకథలడక్కీలూ మ్రోగుతున్నై. పోతరాజుదొడ్లో హరికథలు పాటకచేరీలతోపాటు పండితగోష్ఠులవంటి గంభీర విషయ ప్రదర్శనలు కూడా జరుగుతూంటవి.

ఒకసారి అష్టావధాని నీలకంఠశాస్త్రి చందవోలులో అంభోనిధికి కవిపించి "మీరంతా పండితులు. మీమేదినీపురంలో ఈబ్రాహ్మణునికి ఒకఅవకాశం ఇప్పించరాదటయ్యా" అన్నాడు. ఈవర్తమానం పోనివ్వండి. అలాగే ఒక అవధానం ఏర్పాటుచేయిద్దాం" అన్నాడు అంభోనిధి.

ఇప్పుడు నీలకంఠశాస్త్రిగారు వచ్చి కూర్చున్నారు ఆయనకు ఒక అష్టావధానం ఏర్పాటు చేయించాలి." అంభోనిధి రంగపతితోచెప్పాడు. రంగపతి ముందు తటపటాయించాడు. అష్టావధానం చేయడమేగాదు దాన్ని నిర్వహించడంగూడ చాలా కష్టమైనవని. అష్టావధానంచేసే వారికంటేప్రశ్నికులు పండితులై ఉండాలి. ప్రశ్నికులకంటే శ్రోతలుపండితులై ఉండాలి. ఈదొడ్డిలో లోగడ అటువంటి సామాజికులు దొరికారు. అవధాన పదస్సులు దొరికారు కాని ఇప్పుడు ఈదొడ్డి గానకచేరీలకు ఇచ్చినప్రాధాన్యం పండిత గోష్ఠులకు ఇవ్వలేకపోతోంది. అయినా పూర్వవాసన ఇంకాఉంది. ఏడాదికొక్కసారైనా ఇటువంటిగోష్ఠి జరగకపోతే ఎలాగు? "సరే నేనుపైపై ఏర్పాట్లన్నీ చూస్తాను. సభకుపనంపించి విషయాలన్నీ నీవేచూచుకోవాలి"అన్నాడు రంగపతి అంభోనిధి తాను మాత్రం ఏమిచేయగలడు, నలుగురు శ్రోతల్ని ప్రోగుచేసి కూర్చుండబెట్టగలడే గాని నలుగురు పండితుల్ని తయారు చేసి కూర్చుండబెట్టగలడా! కాని తప్పదు. పండితులుకాని వారినికూడా పండితులను చేసి ఎలాగోకలా ఈతతంగనడిపించాలి

"ఒక్క మాధవస్వామిగారిస్తేనా మనం తీసుకురాగలిగితే యీసభ కొంత వరకు జయప్రదం కావచ్చు" అన్నాడు అంభోనిధి.

"మాధవస్వామి .... ఏమో అతను వస్తాడో రాడో" ఆలోచనా ముద్రి వహించాడు రంగపతి

మాధవస్వామిగారు రంగపతి గారి కావలగారు 70 యేళ్ళవృద్ధుడు ప్రస్తుతం తుంగేరు ఒడ్డున నొంత మామిడితోటలో ఒకఇల్లుకట్టించుకొని ఊరుకు దూరంగా విశ్రాంతిదివాలు గడుపుతున్నారు ఆయన వ్యాకరణాల్లో పెద్ద పండితులు. తొటదాటి ఎక్కడికీకదలడు భగవద్భక్తి గ్రంథపఠనం ఇహాలోకాన్ని, పరలోకాన్ని దాటించే సాధనాలుగా నమ్మినవాడు గతంలో ఆయన చేసిన వ్యాఖ్యానాలు, ఉపన్యాసాలు పోతరాజుదొడ్డినికూడా గౌరవప్రతిష్ఠలతోముంచివేసినై ఒక ప్రబంధంలో ఒకపద్యానికి తప్పుడుటీక వ్రాసిన తుకు విరాపురం వెళ్ళి అక్కడ పండితుల్ని ధూడించివచ్చినవాడు. ఇప్పుడు ఏరథలతోనూ ఏ పండితులతోనూ ఆయనకు సంబంధంలేదు. ఆయనకు ఈరోజుల్లోని కవిత్వాలు అష్టావధానాలుకూడ నచ్చవు. మాటే

దుర్గానంద్

వెక్కిరింపుగా ఉంటుంది ఆయన పాండిత్యానికన్నాముందు ఆయన మాటకు వెరచి ఎవరూ దగ్గరకుపోరు అయినా రంగపతి ఆయన్ను ఒప్పించుకు తీసుకురావాలనే నిశ్చయించుకున్నాడు పోతరాజు దొడ్డిలో ఇదివరకురోజుల్లో అవధానాలు లాంటివి చేయించడానికై తే మంగపతిపూనుకునేవాడు. ఇప్పుడు ఆయన స్థానవేభగీరథమూర్తి ఉన్నాడు భగీరథమూర్తి ఏమిఅంటాడో రంగపతి కొంచెం అనుమానంగా ఉంది ఆయన ఏమీఅడ్డుచెప్పడు మీరు వెళ్ళిరండి" అన్నాడు అంభోనిధి.

రంగపతి, మేడమీదకువెళ్లి ఉన్న విషయం మూర్తికి వివరించాడు,

మూర్తి డీస్టంగా ఆలోచించి "చిన్నాన్నా! ఇలాంటి అవధానాలు మన దొడ్డిలో కాకుండా ఊళ్లో జరిగితే ఎంతో బాగుంటుంది. ఇది చదువు సంధ్యలకు సంబంధించిన విషయాలు. వీటివల్ల గ్రామస్థులకు కూడా ప్రయోజనం ఉండాలి అన్నాడు

"కాని ఇంతవరకు ఇవి మన దొడ్డిలోనే జరుగుతూవచ్చినవి, మన గ్రామస్థులు వీటివట్ల ఏమీ ఇష్టం చూపరు అన్నాడు రంగపతి

"ఇష్టమున్నా లేకపోయినా ప్రజలందరికీ మనం ఈ అవకాశం ఇవ్వాలి గ్రామంలో వీధి భాగవతుల నాటకాలు, తోలుబొమ్మలాటలు మొదలైనవి జరుగుతూనేఉన్నై. కాని పండిత సభలాంటివి ఒక్కటీ జరగలేదు"

"మహా అయితే దీనికి ఏమాత్ర మవుతుంది నూట పదహార్లుఇస్తే శాస్త్రిగారు తృప్తిపడతారు దీనికి ఊరువాళ్ళకులేని పోనిబాధ కలుగజేయడం దేనికి"

"డబ్బువిషయంలో నేనేమీ అనడం లేదు మనం ఎలాగూ దొడ్డిలో దేవిపూజలు అవీ చేస్తూనే ఉన్నాం ఊళ్లో వాళ్ళువస్తూనేఉన్నారు వాళ్ళువేయించే నాటకాలకు మనమూ వెడుతూనే ఉన్నాము. ఈసారి అష్టావధానంలాంటిది కూడా ఊరి నడి మధ్యకు తీసుకు వెళితే అర్థంగాకపోయినా కొంచెం జిజ్ఞాస ఉన్న వాళ్లలో సంచలం కలుగుతుంది కాలం మారుతుంది మనం ఏది చేసినా అందరికి పంచినట్టుండాలి" భగీరథమూర్తి విశాలంగా అన్నాడు

మూర్తి కొన్ని విషయాల్లో విశాలంగానే వ్యవహరించాలి అనుకుంటాడు ఇంగ్లీషుదేశం వెళ్ళి వచ్చిన తరువాత ఇటువంటిభావం ఉండటం సహజం ఈ ఊరుకు సేవను వేయించడం అతను కేవలం సేవాభావంతోనే చేశాడు అని చెప్పడానికి వీలులేదుగాని మొత్తానికి అలాంటి పనులు అతని అర్హతకుతగినవి అర్హతా ఆదర్శం రెండూ రెండు భిన్న వస్తువులైనా ఎప్పుడో ఒకసారి అవి వాటంతట అవి వాటికి తెలియకుండగానే కలసుకుటవి భగీరథమూర్తికి, ముందు ఈ గ్రామంలో రాజకీయ చైతన్యం లేవాలని ఉంది ఆ రోజుల్లో ప్రతి చదువుకున్న వాడికీ ఏదో ఒక చైతన్యం లేవాలనే ఉండేది దేశమంతా అంధకారంలో పడి కొట్టుమిట్టాడుతూ ఉండటంవల్ల ప్రతి చిన్న అగ్గిపుల్లకీ తాను వెలగాలనీ, ఇతరులను వెలిగించాలనీ బాధ ఉండేది. ఇప్పుడు అన్ని ఇండ్ల లోనూ లైట్లు వెలుగుతున్నాయి ప్రకాశ వచ్చింది. ఇప్పుడు తయారయే లైట్లకు ఇదివరకు లాగా ఒక ఇంటి నుండి వేరొక ఇంటికి తీసుకువెళ్ళడానికి వీలైన కొక్కాలూ, హేండిల్సు అక్కర్లేదు తన ఇంటిలోనే గోడమీదనుంచి కేబులుమీదకు చేబులు మీదనుంచి గోడమీదకు జరుపుకునే తిగి ఉంటేచాలు భగీరథమూర్తికి రాజకీయ చైతన్యం లేవాలన్న సంకల్పమున్నా రాజకీయవిషయంలో అతనికే ఒక స్పష్టమైన అభిప్రాయంలేదు ఆయన రాజకీయ దృష్టికోణం అవ్వటి ప్రజా వెల్లువ నడిచే తీరుకు అనుగుణ మైనది కాదు. భారత దేశస్వాతంత్ర్యం, గాంధీస్వాతంత్ర్యగ్రహం కాంగ్రెసు మొదలైన విషయాలను అతడు లండను పత్రికల్లో వెలువడే భావాలులాంటి భావాలతోనే అర్థంచేసుకున్నాడు. ఒకటి రెండు కాంగ్రెసు మీటింగుల్లో ఖద్దరు లాల్చీ వేసుకొని ఉపన్యసించిన మాట నిజమేగాని ఆ ఉపన్యాసం చివరకు పోనుపోను దేనిని సమర్థించిందో అతనికే తెలియదు కలెక్టర్లు డి. యస్. పీలు జడ్జీలు వగైరాలతో అతను తిరుగుతూ ఉంటాడు. వాళ్ళకూ ఈయనకూ ఉన్న తేడా అల్లా వాళ్లు బ్రిటిషువాళ్ళ ఉద్యోగంలో ఉన్నారు ఈయనలేడు ఇటు ఉద్యోగులకూ కాక అటు ప్రజానాయకులకూ కాక ఒక అలంకరణ వెళ్ళి వచ్చిన మనిషి ఒక చిన్న గ్రామంలో ఉండి ఏమి చేయగలడో ఏమి చేయలేడో "అన్నది మనం ఊహించుకోవలసినమాట.

పోతే మేదినిపురం రైతుల్లో రాజకీయ చైతన్య మేమైనా ఉన్నదీ అంటే అది సర్వపూజ్యం. ప్రక్క గ్రామాల్లో స్వాతంత్ర్యోద్యమ సన్నాహాలు ఆశాంతం బ్రద్దలయేటట్లు జయజయధ్వానాలు చేస్తుంటే ఈ గ్రామస్థులు వాటితో ఏమీ సంబంధంలేనట్టు ఏ గోపాలోనో, ఏ డయ్యూడామన్‌లోనో నివశించుచున్నట్టు నిశ్చలంగా నిర్లిప్తంగా గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నారు. మొన్న ప్రక్కనున్న కలపట్రు గ్రామం నుంచివచ్చి ఒక దేశ భక్తుడు ఈ ఊళ్లో సత్యాగ్రహం చేశాడు. వీళ్ళకూ చైతన్యం కలిగించాలి అన్నట్టు అంత బ్రహ్మాండమైన సత్యాగ్రహం జరుగుతూ ఉంటే పోలీసు వ్యాన్లు వచ్చాయి చెస్తుంటే త్రివర్ణ పతాకలు ఆకాశ వీధుల్లో రెప రెపలాడుతూ ఉంటే ఈ మేదినీపురవాసులకు చీమ కుట్టి నట్లు కూడా లేకపోయెను. సత్యాగ్రహిని ఊరేగించడానికీ అభినందించడానికీ, వీడ్కోలు చెప్పడానికీ వచ్చిన వాళ్ళందరూ కలపట్రు గ్రామస్థులూ, తతిమ్మా చుట్టుప్రక్కల గ్రామస్థులూ మాపోలీసులు సత్యాగ్రహిని వ్యాను మీద ఎక్కించుకుని తీసుకు వెళుతు ఉంటే దీనీ ఫోటోయులు దేవీసినపరాక్రమసమయంలో ఊరేగింపుకు వచ్చిన దుర్గ విగ్రహాన్ని చూచి ఆనందించినట్లు ఆనందించి వెళ్లిపోయారు ఇలాంటిగ్రామాన్ని మార్చివలెన చే ఆ మార్పు ఎలాంటిదై ఉండాలి? రాజకీయమా? సామాజికమా? సాంస్కృతికమా? సామాజికవిషయం అయితే రాజకీయం కంటే కష్టమైంది. రాజకీయ మంటే వ్యక్తి సంబంధించిందే గాని సాంఘిక సమస్త సంఘానికి సంబంధించింది తీగె కదిపితే డొంక అంతా కదులుతుంది బుయ్యిమని కందిరీగలు తుట్టెల్లో నుంచి లేచినట్టు అవి వాత్య చేయవుగాని ఒళ్ళంతాకుట్టి ఇంతెత్తున కందిపోయేటట్టుచేస్తవి ఏ వీరేశలింగం పంతులుగారివంటి కర్మిష్టో, ఆతుట్టెల్ను లేవగలడు వాటి బాధను తట్టుకో గలడు కాని సీమదేశం వెళ్లి వెన్నుపూస రొట్టె తిని వచ్చిన భగీరథమూర్తియేమి చేయగలడు? అటు రాజకీయ మనే ఈగల మోతను భరించగలడా? ఇటు సాంఘికమనే కందిరీగను కదపగలడా! అష్టావధానం అన్న మాట విన్నప్పుడు ఇది సాంస్కృతిక కృత్యంగాతోచింది భగీరథమూర్తికి కాని అష్టావధానం అలా గడ్డువిషయం ఎంత గడ్డు అయితేనేం ఆ తివ్వలు, అవధానిగారే వడతారు అని సమాధానపడ్డాడు మూర్తి నాకు పొండిక్యం ఉందని విరోధిగేవాళ్ళరోగం కుదర్చడానికి తెలుగు వాళ్ళు కనిపెట్టిన శిక్ష ఇది

రంగపతి భగీరథమూర్తి మాటకు ఎదురుచెప్పలేదు "మీకేలేదు చిన్నాన్నా నీవువెళ్ళి చిన్న మునసబు పెద్దమునసబు పెద్ద రెడ్డిగార్లతో విచారించి ఈ కార్యక్రమం "ఊళ్లోకచేరీ చూపడిలో జరిగేటట్టు చూడు. కరణం పంతుల్నికూడా కలుసుకోవడం మంచిది"

సరే నన్నాడు రంగపతి ఊళ్లో ఏదీ జరిగినా పెద్ద రెడ్డి పెత్తనం కట్టుకొని అంతా నిర్ధంచేసే వీధి భాగవతుల నాటకం అయితే అందరికంటే ముందు వచ్చి కూర్చొని అందరూ వెళ్ళిన తరువాత లేచి వెళ్లుతాడు. ఆయన మంచి కార్యనిర్వాహకుడు అంతకంటే మంచి ప్రేక్షకుడు పెద్ద మునసబు కొంచెం బెట్టుగా ఉంటాడు. అన్ని విషయాలు పట్టించుకొనన్లేడు డి చివరకుపట్టించుకుంటాడు వెడల్పాటి ముఖం, బుగ్గమీసం ఆయన అన్నకొడుకు చిన్న మునసబు ఇప్పటి కాలం మనిషి అవబోతున్నాడు. కాని ఇంతపెద్ద సంప్రదాయకపు ఊరును లేవనెత్తలోతూ ఎత్తలేక తానే చతికిల బడి కూర్చున్నట్టు ఉంటుంది అతని ముఖం. రంగపతికి అందరికంటేనూ, చనువు ఉంది. రంగపతి మునసబుగారింటికి వెళ్లాడు పెద్దరెడ్డి కూడా పాయంకాలం వేళల్లోవచ్చి ఆ అరుగుల మీదే కూర్చుంటాడు.

రంగపతి నవ్వం చిటికెడు పీల్చుకుంటూ, తుండుగుడ్డతో ముక్కుతుడుచుకుంటూ, తనఇంటప్రక్కనే రావడంచూచి మునసబు పెద్దమంచం వాల్చి "రండి అన్నగారు! ఇవాళ ఇలా దయచేస్తున్నారు" అన్నాడు.

"మేమంతా ఆరోగ్యంగా నేడున్నామె మామగారికి మామీదెందుకు దయగలిగిందో" అని పెద్దరెడ్డిచమత్కరించాడు.

"మీఆరోగ్యం కూడా నాకుకావాలి. అల్లుడూ" అని రంగపతి సమాధానించాడు.

"మేమంతా ఆరోగ్యంగాఉంటే మరి మీరు ఆరోగ్యంగా ఉంటూరాలని"

"పరవాలేదు, మందులన్నీ నా ఒంటిలోనేఉన్నై" అంటూ "ఏం పెద్దరెడ్డీ! ఈమధ్యన బొత్తుగా కనిపించడంలేదు" అన్నాడు రంగపతి.

"ఏముంది చేలో వంగలువేశాం — ప్రొద్దున తొమ్మిదిగంటలకే అన్నం తిని వెళ్ళి అక్కడే మంచం వాల్చుకు పడుకుంటాం గొడ్లుగోదా తోలుతూ"

"ఈరోజేదు వంట ఎట్లాఉంది?"

"పరవాలేదు, తూర్పేపు సోలాలు మాత్రం కొంచెం దుబ్బుచేసినాయి వీటికేం పరవాలేదుగాని మీవైద్యం ఎలా ఉంది?పొరుగూళ్ళవైద్యంసాగుతోందా!"

"సాగుతూ నేడింది కాని నేనే బద్ధకిస్తున్నాను. వెనుకటిలాగా ఎక్కువ ఊళ్ళుపెట్టుకొని నిభాయించలేము పెద్ద రెడ్డి!"

"అవును పెద్దవారైపోతున్నారుగదా ఇంకానయంగట్టిపుటకగాబట్టి ఆమాత్రమైనా నెట్టుకువస్తున్నారు."

"జిల్లడుగు నేరుపాదుమాత్రంవెళ్లకతప్పడంలేదు అక్కడికీ చెబుతున్నాను ఈ ఎండల్లో రాలేపోతున్నాను, ఎవ

(మిగతా 4వ పేజీలో)

సైనికులకు ఆహార సరఫరా సమస్యలు

మామూలు సమయాలలో కూడా సైన్యాన్ని పోషించడం వ్యవప్రయాసలతో కూడినపనే అందులోను ప్రస్తుతం మన సైన్యం ఉన్నట్లుగా కొండపాట రహదారి సౌకర్యాలతో సుదూర ప్రాంతాలకు వ్యాప్తమై మరొకవంక 18,000 అడుగులకు మించిన ఎత్తైన స్థావరాలలో విధులునిర్వహిస్తున్నప్పుడు ఇది ఒక బృహత్తరమైన కార్యభారమే అవుతుంది. హిమాలయ ప్రాంతాలలో 18,000 అడుగుల ఎత్తునఉన్న స్థావరాలలో అన్నం వండడానికి ఆరుగంటలు పడుతుంది.

ఇటువంటి ప్రాంతాలలో పనిచేస్తున్న సైనికులు అధిక వ్యయ ప్రయాసలకు ఓర్వవలసి ఉంటుంది కనుక వారికి సుఖపక ఆహారంఅందచెయ్యాలి, పంటవార్పులకు ఎక్కువ అలస్య జరగడానికి వీలుండదు. అసలీ అవసరమే లేకుండా ఉంటే మరీ మంచిది. వీరికి అందచేసే ఆహారం దీర్ఘకాలంనిలువచెయ్యడానికి అనువుగా ఉండాలి. ఇది సాధ్యమైనంత తక్కువ ప్రమాణంలో ఉండాలి. విమానాలలో లేదా ఇతర రవాణా వాహనాలలో ఈ ఆహారపు బంగీలు ఎంత తక్కువచోటు ఆక్రమిస్తే అంతమంచిది ఇంకేకాదు దీని బరువుకూడా సాధ్యమైనంత తక్కువగా ఉండాలి అవసరమైతే సైనికులు ఆహారపు బంగీలను బుజాలపై మోసుకొని పోవడానికి వీలైనంత తేలిగ్గా ఉండాలి

వేడం ప్రతికడానికి చాలినంత ఆహారం మాత్రమే ఇవ్వడంతో సరిపోదు. వారికి మంచిబలం సమకూర్చే ఆహారం అందచెయ్యాలి. అంతేకాదు, అది మంచి రుచికరంగా ఉండడం కూడా ముఖ్యం

ఆహారంలో నీరు తీసివెయ్యడమే ఈ సమస్యా పరిష్కారానికి మార్గం. ముం

(మిగతా 4వ పేజీలో)

రాయపూర్ ప్యాసింజరు చీకటిని చీల్చుకుంటూ దుకుపోతున్నదిపొగలు సెగలు చిమ్ముకుంటూ.

మూడోతరగతిప్రయాణీకులపెట్టెలో నగ మందికిపైగా నిద్రతో జోగుతున్నారు మెళుకువగాఉన్న కొద్దిమంది "మధ్యవయస్కుడు" చెబుతున్న విషయాన్ని ఆసక్తితో వింటున్నారు

"ఆరోజు శుక్రవారం కాలేజీ అడిటోరియం కనులపండువుగా ఉంది సీతాలోకచిలుకల్లా అలంకరించుకున్న అమ్మాయిలూ నలగని యిస్త్రీ మడతలు నర్దుకుంటూ తిరిగే అబ్బాయిలూ — అంతా ఎవరిసొబాల్లో వారు కూచున్నారు యింకోపావుగంటలో డిబేటు ప్రారంభమవుతుంది "నేటివివాహాలు- వాటివరణామాలు" అనే విషయంమీద మాట్లాడాలి పదిపదిహేనుమందిదాకా పేర్లు యిచ్చారు డిబేటులో పాల్గొనడానికి.

బి ఏ ఫయినల్ చదువుతున్నమూర్తి ఆవేళ ప్రయిజు తనదేననే ధీమాతో ఉన్నాడు. అతని మిత్రులు కూడా మూర్తికే విజయంతథ్యంఅనే ధైర్యంతో ఉన్నారు

డిబేటు ప్రారంభమయింది మొదట మాటాడిన గోపాలరావు విద్యార్థుల కరతాళ ధ్వనులమధ్య వేదికమీదినుంచి దిగాడు తర్వాత ముగ్గురుమాట్లాడారు పిల్లవాడు పారా వప్పజెప్పినట్టు, ఆ తర్వాత మూర్తిపేరు పిలిచారు

మూర్తి మైకుముందు నిలబడ్డాడు "వివాహమనేది జీవితకాలమూ స్త్రీపురుషులనుభవి చవలసినపని. అది అదర్శప్రాయమయినదిగా ఉండాలి .... కట్నాలు కానుకలకోసం ఆశించడం అవివేకం! చదువుకునే విజ్ఞానవతుల మధ్య నందుకు సమాజంలో పరిస్థితుల్ను అర్థం చేసుకోవాలి.... కట్నాలూ, కానుకలూ యివ్వలేనిస్థితిలోఉన్న మధ్య తరగతి కుటుంబాల్లోని తల్లిదండ్రుల ఆగచాట్లు యువకులు గుర్తించాలి ప్రతివిద్యార్థి చేసుకొనబోయే వివాహమూ—పదో ఒక విధమయిన ఆదర్శవంతమయినదేనన్న సంతృప్తికలిగితే తన వివాహానికిఅంగీకరించాలి అలా జరిగినప్పుడు ఆడపిల్లల పెళ్ళి చేయటమనేది ఒక సమస్యగా పర్యవసకుండా చేయవచ్చు ఆబాధ్యత పెళ్ళికాని యువకులమీద పేడన్నది...." ధోరణిలో సాగిపోతోంది మూర్తిఉపన్యాసం,

న్యాడిటోరియం అంతానిశబ్దం ఆవరించింది ప్రతివాడు చెవులు రిక్కించి మూర్తి ఆవేశంతో చెబుతున్నది వింటున్నారు. సరిగా యిరవయి నిమిషాలు మాట్లాడిమిన్నుముట్టిన కరతాళధ్వనుల మధ్య మూర్తి నిష్క్రమించాడు. ఆ తర్వాత మాట్లాడినవారెవ్వరూ జడ్జీలను గాని విద్యార్థులనుగాని ఆకర్షించకపోవడంచేత మూర్తికే ప్రథమ స్థానం లభించింది

విద్యార్థినీ లోకమంతా మూర్తికొక విశిష్టస్థానాన్నిచ్చింది మూర్తిపెళ్లాడే పిల్ల అదృష్టాన్ని ఊహించుకుని కొందరాడపిల్లలు అసూయ చెందారు

అటువంటి మూర్తితనవిషయంలోనే జాటతప్పి తన ఆశయాలను వక్రగతిని పట్టించాడంటే చింతగాలేదూ!" అని ఆగాడు మధ్యవయస్కుడు.

ఆయన ప్రశ్నార్థకపు ముఖం చూచి మిగతా ప్రయాణీకులకు ఉత్సుకత పెరిగింది.

చిటికెడు నస్యం నాసికాపుటల్లో యిముడ్చుకుని పునః ప్రారంభం చేశాడాయన.

"మూర్తి విజయవంతంగా చదువు ముగించాడు, కొందరాడపిల్లలు స్వతంత్రించి అతనికి ఉత్తరాలువ్రాశారు తమ తల్లిదండ్రులను ఒప్పించగలమనీ పెళ్ళికి అంగీకరించవలసిందనీ

పెళ్ళికావలసిన ఆడపిల్లలు అట్లా కొందరవడకూడదనీవాళ్ళనుస్వయంగా మందలించాడు మూర్తి చదువు ముగించుకుని యింటికివచ్చినదగ్గరనుంచీ తల్లితండ్రి అతని పెళ్ళివిషయం ఆలోచన చెయ్యడం మొదలుపెట్టారు.

కట్నం నాలుగువేలకు నయాపైసా తగ్గనన్నాడు తండ్రి. తల్లికి మాత్రం ఏదోవిధంగా పిలయినంత త్వరలో కొడుకు పెళ్ళిచెయ్యాలని ఆశ.

మూర్తికి మేనత్తవరసయిన దూరపు బంధువు ఒకామెఉంది కావడానికి దూరపుబంధువే అయినా యీ రెండు కుటుంబాలూ పదిపన్నెండు సంవత్సరాలు వయిగానే యిరుగూపొరుగుగా ఒకరినొకరు ప్రాణసమానంగాఉన్నారు.

ఆవిడభర్త రెవెన్యూ డిపార్టుమెంటులో మంచి హోదాలో ఉండేవాడు అంచగొండితనం కేసు బదాయించి ఉద్యోగంనుంచి ఉద్యోగన చెప్పారు.

యింట్లో చిన్నా పెద్దా అయిదుగురు పిల్లలు పెళ్ళికెదిగిన ఆడపిల్ల అదరికంటె పెద్దది. యింటిఖర్చులూ పోషించాలి పిల్లపెళ్ళిచేయాలి! ఉన్న ఉద్యోగం ఊడిపోవడం గాకుండా రెండు మూడువేలరూపాయలదాకాఖరిమా వేస్తారనే వదంతి-యిన్ని దిగుళ్ళనుమనసులో యిముడ్చుకోలేక మంచంపట్టి ఆరునెలలు తిరక్కుండా చనిపోయాడు.

దానితో, ఆమె పిల్లలను తీసుకుని పుట్టింటికి చేరుకుంది నాలుగేళ్ళక్రిందట

మూర్తికి పెళ్ళిసంబంధాలు వెదుకుతున్నారని తెలిసి ఆమె స్వయంగావచ్చి తనకష్టాలను వెళ్ళబోసుకుంది. తన కూతుర్ని ఆయింటి కోడలుగా చేసుకోమని ప్రాధేయపడింది కానిమూర్తితల్లి దండ్రులు యిందుకు సమ్మతించలేదు.

"మారుతి"

అనేక సాకులుచెప్పారు. యిప్పుడప్పుడే మాఅబ్బాయికి పెళ్ళి చేయమన్నారు. వచ్చినామె అభిమానంతో వెళ్ళిపోయింది.

మూర్తి ఆలోచించాడు మేనత్త కూతురు అతనికి బాగాతెలుసు. చిన్నప్పటి నుంచీ యిద్దరూ ఆడుకుంటూ, తిట్టుకుంటూ కొట్టుకుంటూ పెరిగారు. పట్నవత్పేర్గొద్ది బాజాకుగా మాలతీలతలా—సన్నగా పొడవుగా పెరిగింది. అందమయిన కళ్ళలో కొంగిచూపే చిలిపి చూపులు, కన్నె ముఖంలో ఉండే ముగ్ధత్వం మూర్తిమనసులో బరచుకున్నయి. ఆమెనాతన అర్థాంగిగాచేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. కాని తల్లిదండ్రులను ఒప్పించే ధైర్యంలేదు.

యింటివగ్గర అలేఖాలం ఉండనక్కర్లేకుండా జతని "బిలాయ్"లో ఉద్యోగం దొరికింది. నౌకరీ మంచిది గనక వెళ్ళకతప్పదు అనుదుచేత పెళ్ళి ప్రయత్నం వాయిదావేసుకున్నారు.

మూర్తిమాత్రంఉద్యోగానికి బిలాయ్ వెళ్ళేటప్పుడు వారిలో మేనత్తగారి ఊళ్ళో ఒకరోజు మకాంచేశాడు. ఆమె కూతుర్ని తప్ప మరొకర్ని చేసుకోనని గట్టిగా మాటయిచ్చాడు, ఆమె వంతోషంతో ఉప్పొంగిపోయింది.

ఇదుగూ పొరుగును పిలుచుకువచ్చి "అతనే మాఅల్లుడు" అని గర్వంగా చూపించింది ఆమె కూతురు కూడా లోలోపల సిగ్గుపడిపోయింది. యిరుగు పొరుగువాళ్ళు తనవాళ్ళతో ఆ భర్తను గురించి మాట్లాడుకుంటుంటే.

మూర్తివెళ్ళి ఉద్యోగంలో చేరాడు. సంవత్సరం అయింది. నెలకూ రెండు నెలలకూ ఉత్తరాలు రాస్తూఉండేవాడు మేనత్తకు.

పిల్లకు ఈడు మించిపోతున్నదనీ ఒక నెలరోజులయినా శలవుపెట్టివస్తే ఆ మూడుముళ్ళూవేసి తనబరువు తగ్గించుమని ఆమె వ్రాయించింది. వారం రోజులకు మూర్తిదగ్గరనుంచి సమాధానం వచ్చింది. ముహూర్తంపెట్టి, పత్రాలన్నీ చేసుకుని తనకు తెలియకే సైతే శలవు మీద వస్తానని.

ఆవిడ సంతోషంతో ఉక్కిరిబిక్కిరిఅయిపోయింది. బంధువులందరికీ ఉత్తరాలు వ్రాయించింది. పెళ్ళిపనులు మొదలుపెట్టింది. బ్యాంకులో ఉన్న వెయ్యి రూపాయలూ తెప్పించి పెళ్ళిఖర్చుతీరేదవెచ్చించింది ముహూర్తం వచ్చి రోజుదగ్గరపడింది అందరికీ సంపించింది.

బంధువులురావడం మొదలుపెట్టారు, పెళ్ళి పందిరితో కళకళలాడుతున్నది యిల్లు వాళ్ళుఉంటున్న యిలు బాలదనే ఉద్దేశ్యంతో నత్రంలో వివాహం జరిపించాలని నిర్ణయించి తగినపరిస్థితులు చేసుకున్నారు.

తెల్లవారితే పెళ్ళి! వచ్చిన బంధువులతో మాట్లాడటం లోపలకాకుండ చూడాలనే శక్తినంచన లేకుండ శ్రమపడుతున్నదామె.

"పెళ్ళికొడుకు యింకారాలేదు ఎవరు చేత" అని అడిగారు కొందరు.

"తెల్లవారుఝామున రైలులోవస్తాడని" సమాధానం చెప్పిందిఅడిగినవారికి.

ఉదయం తొమ్మిదింబావుకు అన్నవి తెల్లవారుఝామున వచ్చిన రైలు దగ్గరకు వెళ్ళినవారు తిరిగివచ్చారు.పెళ్ళికొడుకురాలేదు!!

ఈవార్తవిన్న పెళ్ళివారింట్లో ఒక్కసారి మోహాల్లోమాకతిపాటుకు తిత్తుడు చుక్క లేకుండాపోయింది యింతవరకు వారినిసంగతి చెప్పక్కర్లేదుగా. పంతోషంతో కళకళలాడవలసిన పెళ్ళివారి యిల్లు విచారంతోరిండిపోయింది.తల్లీ-కూతురూ ఒకటే వేడుపు "

ఆయన చెప్పటం ఆపాడు.

అర్ధరాత్రి నిశ్శబ్దంలో, ఉన్నపత్తువంతా విని యోగిస్తున్నట్టుగా శబ్దంచేయకుండా వెళ్తున్నదిరైలు.

ముంచుకువస్తున్ననిద్ర తేలిపోయి అందరికళ్ళల్లోనూ ఆతృతనిండిపోయింది. సానుభూతితో వారిహృదయాలు పరితపించినవి.

"అయితే పెళ్ళి ఆగిపోయిందన్న మాట!" అన్నాడు ఒక ప్రయాణీకుడు.

"యింకేం పెళ్ళి! పిల్లాడు చిడగా చేశాడు అతల్లీ కూతుళ్ళనో అన్నారొకరు.

"ఫలానాకారణంవల్ల రాలేకపోయినానని కూడ తెలియచేయలేదన్నమాట!" ఒకాయన సన్నెస్సుభరించలేకఅడిగాడు.

మరోమారు ఘాటుగా పొడుంపట్టు పట్టి ఆయన చెప్పడం మొదలుపెట్టాడు.

"ఉదయం బండికూడ ఎప్పుడయితే రాలేదో వెంటనే ఫోనులో మాట్లాడడానికి ప్రయత్నించారు. కానిమూర్తి అక్కడలేడని చెప్పారు. సమాధానకోసం తెలిగ్రాం యిచ్చారు. పాయింత్రం వరకు సమాధానం రాలేదు. అతల్లీ కూతుళ్ళ ఘోష, వర్ణనకతీతమయిపోయాను. చేతిలోఉన్న డబ్బంతా పెళ్ళి ఖర్చులకు హరించుకుపోయింది.... అసలే మగవాడులేని సంసారం అది! దాపీకోడు అశనిపాతంలా ఈదెబ్బ.... అసలు సంగతేమిటో కనుక్కుంటామని వెళ్తున్నానునేనుదైవ నిర్ణయం ఎలా ఉన్నదో!"

కనుకొలకులలో నిలిచిన కన్నీటి చుక్కలను వేలితోతీసివేసివిదిలించాడు.

శ్రోతలయిన తోటి ప్రయాణీకులు కూడ చలించిపోయారు.

వారిలో మిగిలిన సందేహాలు మాత్రం నివృత్త